




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 7 జూన్ 2025


## మానవాళికి కావలసిన
# అన్ని పంటలు పండించాలి

- హుస్నాబాద్ రైతు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్



మిగతా 4లో

## భూభారతి తో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం

- ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి.
- రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మిగతా 5లో

## ఇస్మాయిల్‌ఖాన్‌పేట్‌లో
# కృత్రిమ ఇసుక కలకలం

- అనుమతుల్లేకుండానే తయారీ రెవెన్య డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యం
- ఎమ్మార్వోకి తెలియదట, అధికారుల మౌనంపై గ్రామస్థుల ఆగ్రహం



మిగతా 8లో



## విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలి

## : బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ శంకర్



పుల్కల్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఈ షోజీపేట పుల్కల్ గ్రామాల్లో నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. పాఠశాలల ప్రయోజనాలు విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదు-పాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని,బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలుగు గ్రూప్ సభ్యులు అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే
# మనకు న్యాయం, మన కష్టాలు తీరతాయి

## : మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు





మిగతా 5లో

# రైతుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి తుమ్మలకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి

## : బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబును సన్మానించిన ఎమ్మెల్సీ

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : రైతుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం హుస్నాబాద్ లో నిర్వహిస్తున్న రైతు మహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి వినతిపత్రం అందజేశారు.తెలంగాణ రాష్ట్ర మహోత్సవ కార్యక్రమానికి ఇరువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ రుణామాఫీ, రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతులకు అందజేయాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్నమలై అంజి రెడ్డి చేత రైతులకు సంబంధించిన స్టాల్ ను ప్రారంభించారు. కార్యక్రమానంతరం బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబును ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. కార్యకర్తలకు ఏ సమస్యలున్న వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, పార్టీ సీనియర్



నాయకులు వరియోగుల అనంతస్వామి, పట్టణ అధికార ప్రతినిధి నారోజు నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, నాయకులు న్యాలం సందీప్, అశాడపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని టీఆర్టీఎఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నందున తల్లిదండ్రులు వారి బడి ఈడు పిల్లలను పంపి వినియోగించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యనందిస్తానని విద్యా

## - టిఆర్టిఎఫ్ ఆధ్వర్యంలో పట్టణం లో బైక్ ర్యాలీ

హామీ ఇస్తూ ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయ శంకర్ గారి ఆశయ సాధన కై, బడి ఈడు పిల్లందరిని బడిలో చేర్పించే లక్ష్యం ను నెరవేర్చుటకు మరియు పిల్లందరిలో దాగి ఉన్న వైయక్తిక ప్రతిభ పాటవలను వెలికితీసి, స్వేచ్ఛాయుత వాతావరణం లో నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పరచి, వారి వారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనే తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంకల్పం లో నేను భాగస్వామి గా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి, ప్రొఫెసర్ జయ శంకర్ బడి బాట ను విజయవంతం చేస్తానని మనసా, వాచా, కర్మనా ప్రతిజ్ఞ చేయుచున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైతి ఐలయ్య, ఎంఈఓ శ్రీనివాస్ , జిల్లా అసోసియేషట్ అధ్యక్షులు ప్రభాకర్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి మెహన్ శర్మ రామాయంపేట అధ్యక్షులు నాగేందర్, ప్రధాన కార్యదర్శి నర్సింహారావు నిజంపేట మండల అధ్యక్షులు నవీన్ రత్నాకర్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా నాయకులు పాల్గొంటారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శుక్రవారం పెద్ద శంకరంపేటలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.. పేట మండల పరిధిలోని టింకటి గ్రామానికి చెందిన గడ్డం సాయమ్మకు 16 వేలు మాడిశెట్టిపల్లి గ్రామానికి చెందిన శైలజకు 39 వేల .. బూరుగుపల్లి గ్రామానికి చెందిన సాయిలుకు 14,500 రూపాయల చెక్కులను మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్.. నాయకులు సురేష్ గౌడ్ దత్తు అశోక్ మాణిక్ రెడ్డి కోణం అంజయ్య కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నీ పరిశీలించిన కాయకల్ప బృందం సభ్యులు

## - కాయకల్ప బృందం సభ్యులకు పుష్ప గుచ్చాలు అందజేత



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం కాయకల్ప ఎక్సటర్నల్ అసెస్మెంట్ నిర్వహించారు. వైద్యులు డాక్టర్ అమీర్ సింగ్, సాకారం రేఖా ఆధ్వర్యంలో కాయకల్ప బృందం గజ్వేల్ దవాఖానను పరీక్షించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ రాము పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. కాయకల్ప సభ్యులు దవాఖానలోని వివిధ వార్డులు ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో దవాఖాలను క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్



చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. అనంతరం వారు ఆస్పత్రి నిర్వహణ తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ జయ శ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము, ఆర్ఎంవో డాక్టర్ మంజుల, డాక్టర్ కళ్యాణం సుమన్, డాక్టర్ ప్రణీత, డాక్టర్ త్రివేణి, డాక్టర్ సమీక్ష, డ్యూటీ డాక్టర్ శివప్రసాద్, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూప రాణి, శ్రీనివాస్, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్స్ మానిక్య వీణ, మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేసిన టీ జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : ఇందిరమ్మ ఇంటి పథకానికి ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్వరలోనే గృహప్రవేశాలు చేసుకునేలా లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలని టీజీఐఐ సీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు. శుక్రవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన 35 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఇంటి నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మింప చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా లోటు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారుల ఖాతాలోనే ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందనీ చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై .ప్రభు, సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, హౌసింగ్ పీడీ తిరుపతిరావు డి ఈ మాధవరెడ్డి, ఎంపీడీవో రత్నవని, హౌసింగ్ ఏఈ సౌజన్య, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి , అమీనోద్దీన్, అనిల్ కుమార్, జైపాల్, పురుషోత్తం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బడీడు పిల్లలు బడిలో ఉండాలి



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : బడీడు పిల్లలందరూ బడిలో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు సహకరించాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు అనేక రకాల వసతులను కల్పిస్తుందని, ఈ విషయంపై గ్రామాలలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు చిన్నారులను బడిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇంఛార్జి ఎంపీడీఓ షాకీర్అలీ, హెచ్ఎంలు విఠల్, సత్యకుమార్,మారుతి, గ్రామకార్యదర్శి వెంకటరాములు తదితరులున్నారు.

# బడిబాట కార్యక్రమం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం చేపట్టామని ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫాం, ఉచిత నోటుబుక్ లతో పాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నామన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలలో వందకు వందశాతం విద్యార్థుల ఉత్తీర్ణత సాధించారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్,శ్రీనివాసచారి,దేవయ్య,వెంకటస్వామి, ప్రవీణ్, విట్టల్,ప్రణయ్,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ అరుణ, సిఆర్పి రాజు,గ్రామ కార్యదర్శి నర్సింలు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మిలిగిరి పేట గ్రామంలో రెవెన్యూ సదస్సు, ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం
### - పాల్గొన్న సీడీసీ చైర్మన్ గడిల రాంరెడ్డి, ఎమ్మార్వో సరస్వతి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం మిలిగిరిపేట గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, మండల తహసిల్దార్ సరస్వతి సమస్యలపై వినతులు స్వీకరించి పరిష్కార మార్గం చూపుతామన్నారు. అలాగే గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, ఏ ఈ రేష్మ, ఆత్మకూర్ తాజా మాజీ సర్పంచ్ గంగన్న, వెంకటాపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మిలిగిరి పేట గ్రామపంచాయతీ సెక్రటరీ రాములు, మెలిగిర్పేట్ మాజీ సర్పంచ్ రాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు



షాబుద్దీన్ మిలిగిరి పేట యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సింగర్ అంజిరెడ్డి, ఆనంద్ రెడ్డి, తుల్జారాం, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి యాదయ్య యెసుబ్ ఊశయ్య శ్రీనివాస్ మిలిగిరి పేట గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదాశివపేట మండల బిజెపి పార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : బిజెపి పార్టీ బోలోపేతానికి కృషి చేసే విధంగా సదాశివపేట మండల బీజేపీ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు ఆదిత్య కులకర్ణి అన్నారు. బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నామ హరీష్, ఉక్కిస భరత్, మండల ఉపాధ్యక్షులుగా పావని విట్టల్, రాయపల్లి విద్యాసాగర్, లక్ష్మీ తుల్జాయ, పడమటి స్వప్న శ్రీశైలం, మండల కార్యదర్శిగా కుమార్, మోహన్ చారి, పి.ప్రసాద్, జి.శ్రీకాంత్ మండల కోశాధికారి సుభాష్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆదిత్య మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా కమిటీ సభ్యులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా అన్నారు. నూతన కార్యవర్గ ఎన్నికకు సహకరించిన పట్టణ మరియు జిల్లా నాయకులకు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆదిత్య కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు : జిన్నారం తహసిల్దార్ దేవదాస్

జిన్నారం మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిన్నారం మండలంలోని మాదారం, జిన్నారం గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ అధికారులు భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్నారం గ్రామంలో 49 దరఖాస్తులు రాగా, మాదారం గ్రామంలో 46 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చినట్లు తాసిల్దార్ దేవదాస్ తెలిపారు. రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు,స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, రెవెన్యూ సిబ్బంది మౌలాలి, స్వప్న, రైతులు స్థానికులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మించుకోవాలి
### : కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి



బెజ్జంకి,మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మించుకోని సొంతింటి కల సహకారం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కేసరత్నాకర్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల స్థలంలో హౌసింగ్ ఏఈ రవళితో కలిసి రత్నాకర్ రెడ్డి ముగ్గు పోసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను సహకారం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందన్నారు.ఈ పథకం కింద విడతల వారిగా అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

పంచాయతీ కార్యదర్శి అనూష,ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు రెడ్డి రామకృష్ణారెడ్డి,కారోబార్ మల్లేశం,నాయకులు



చిలువేరు రాజిరెడ్డి,శ్రీనివాసరెడ్డి,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 111 దరఖాస్తుల స్వీకరణ



అందోల్ మేజర్ న్యూస్ : భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా 111 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు అందోల్ మండల తహసిల్దార్ ఎస్. తెన్మోజీ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నాసాగర్, రోళ్లపాడు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అన్నాసాగర్ గ్రామంలో 56, రోళ్ళపాడు గ్రామంలో 55 దరఖాస్తులు సదస్సులకు వచ్చినట్లు ఆమె తెలిపారు. ప్రజలు రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, ఆర్ ఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మేళాకు తరలిన రైతులు..



బెజ్జంకి,మేజర్ న్యూస్: రైతు మహోత్సవం సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు శుక్రవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో బస్సులలో భారీగా తరలి వెళ్లారు. కిసాన్ మేళాలో వివిధ రకాల విత్తనాలు ఆధునిక పరికరాల ప్రదర్శన,వివిధ పంటల్లో అధిక దిగుబడులకు పాటించాల్సిన మెలుకువలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పించనున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సంతోష్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన అనంతరెడ్డి



మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో అంగన్ వాడి టీచర్ దేవరంపల్లి రేణుక అనారోగ్య కారణం వల్ల స్వర్గస్తురాలైనారు. ఆమె మరణ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అనంత్ రెడ్డి రేణుక కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## అదృశం అయిన వ్యక్తి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని నాగ్వర్ గ్రామం గత 5 రోజుల నుంచి అదృశ్యమైన వ్యక్తి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్ర పరిధిలోని నాగ్వర్ గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యం,స్థానిక ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం నాగ్వర్ గ్రామానికి చెందిన బేగారి విజయ్ కుమార్, 35 5 వ తేదీ నుంచి అదృశం అయినట్లు భార్య బేగరి మాధవి స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నారాయణ తెలిపారు.అదృశ్యం అయిన వ్యక్తి 35 సంవత్సరాలు ఉదయం 11:30 నిమిషాలకు సమయం నుంచి అదృశ్యం అయినట్లు తెలిపారు.ఎరుపు తెలుపు రంగు టీషర్ట్,ఎత్తు 5,4 ఉన్నట్లు భార్య తెలిపిందని అన్నారు.భార్య ఫిర్యాదు మేరకు నేరం 53/2025 నేర విభాగం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్సి నారాయణ తెలిపారు.వ్యక్తి ఎవరికన్నా కనిపించినచో ఈ క్రింది ఎస్సై నారాయణ 8712656770, సీఐపీ జహీరాబాద్ 8712656732 నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేత



బెజ్జంకి,మేజర్ న్యూస్:మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశానుసారం శుక్రవారం బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను సహకారం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని అమలు చేస్తుందన్నారు.ఈ పథకం కింద విడుతల వారిగా అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి యాదగిరి,ఇందిరమ్మ కమిటీసభ్యులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మానవాళికి కావలసిన అన్ని పంటలు పండించాలి

## ◆ హుస్నాబాద్ రైతు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మేజర్ న్యూస్ : సిద్దిపేట్ జిల్లా హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం రైతు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.... రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలని అలా కావాలి అంటే మానవాళికి కావలిసిన అన్ని పంటలు పండించాలన్నారు. మన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నామని మన పంటలు ఇతర దేశాలు కావాలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలని ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలని అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందన్నారు. వ్యవసాయ యూనివర్సిటీ వీసీలకు ,ప్రొఫెసర్లు , శాస్త్రవేత్తలు, అనుభవం ఉన్న రైతుల ద్వారా మీరు నేర్చుకోవాలనిమన భూమికి ఏ పంట అవసరమని ఏ పంట వేస్తే ఆదాయం అధికంగా వస్తుందని చూసిన తర్వాత పంటలు వేయాలన్నారు. మనం ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలు తెచ్చుకునే పరిస్థితి వచ్చిందని మనం ఇతర రాష్ట్రాలు మరియు దేశాలకు కూరగాయలు పంపించే స్థాయికి రావాలన్నారు.తెలంగాణ రైతులను కాపాడుకుంటూనే సంతోషంగా ఉంటారని 35 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని ఈ సంవత్సరం రైతు భరోసా రైతులు పంటలు వేయకముందే మీ ఖాతాలో డబ్బులు జమ అవుతాయని మంత్రి అన్నారు. రైతాంగానికి కావాల్సిన ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని హుస్నాబాద్ లో గోదాములు ఏర్పాటు చేస్తామని వచ్చే నెలలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని ఆయిల్ ఫామ్ ద్వారా మూడవ సంవత్సరం నుండే ఆదాయం వస్తుంద అంతర పంటలు ద్వారా హార్టికల్చర్ నుండి కూడా పైసలు వస్తాయన్నారు.కేంద్రం పూర్తిస్థాయిలో ఎరువులు సప్లై రావడం లేదని యూరియా ముందే బఫర్ స్టాక్ పెట్టుకున్నామని విత్తనాలు కొరత లేదని నష్టం వస్తున్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సన్ ఫ్లవర్,జొన్నలు ,మక్కలు, పెసలు కూడా కొనుగోలు చేశామన్నారు. దీనిపై కూడా రాజకీయాలు మాట్లాడడం మంచిది కాదని ప్రభుత్వం ,ప్రతిపక్షాలు రాజకీయాలకు అతీతంగా రైతులను ఆత్మీయంగా దగ్గర పెట్టుకోవాలన్నారు. కేంద్రం ఒత్తిడి తెచ్చి ఆయిల్ ఫామ్ మీద ప్రకటించిన మద్దతు ధరకు రైతుల దగ్గర నుండి ధాన్యం కొనాలని కేంద్రం కొనాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పాడి పరిశ్రమ ,ఆవులు ,గేదెలు ,చేపలు వ్యవసాయ అనుబంధ రంగాల పెంచాలని మునగ ద్వారా మంచి ఆదాయం వస్తుందని తెలిపారు. హుస్నాబాద్ రాబోయే రోజుల్లో పచ్చని పాడి పంటలతో సశ్యశ్యామలంగా ఉండాలని రైతు మహోత్సవంలో మూడు రోజుల పాటు అన్ని అంశాల పై అవగాహన కల్పించాలని రైతులు సమస్యలు



వారి అనుభవాలు చెప్పాలని సూచించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ హుస్నాబాద్ ఎత్తైన ప్రాంతమని ఇక్కడ తొండలు గుడ్లు పెట్టే ప్రాంతంగా ఉంటే గతంలో వైయస్సార్ శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కాలువలు వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక యంత్రాలు రైతులకు అవగాహన కల్పిస్తాయన్నారు. సిద్దిపేట్ కరీంనగర్ హనుమకొండ వరంగల్ జిల్లా రైతులు పాల్గొని రైతు మహోత్సవ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. విద్యాలయాలను పెంచడం ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి కృషి చేయడం కొండలు గుట్టలతో ఉన్న ఇక్కడ టూరిజం అభివృద్ధి చేయడం ఈ ప్రాంతం 90 శాతం పాడి పశువులతో ఉందని ఇక్కడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. హుస్నాబాద్ రైతాంగం ఎక్కడికి వెళ్లినా చెప్పేలా తెలంగాణ రైతాంగానికి మార్గదర్శకత్వం కావాలని మంత్రి పొన్నం సూచించారు. వీరితో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, సంబంధిత అధికారులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించేందుకే భూ భారతి చట్టం

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

*చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం భూభారతి రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సందర్శించి నిర్వహణ తీరును శుక్రవారం పరిశీలించారు*



మేజర్ న్యూస్ పుల్కల్.... చౌటకూర్ మండల పరిధిలోని పోసానిపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు ను సందర్శించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రైతులతో మాట్లాడారు. భూభారతి విశిష్టతను తెలియజేశారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సు దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన,విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ సూచించారు.భూభారతి చట్టం లో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, అందుకు రెవిన్యూ అధికారులు రైతులకు పూర్తిగా సేవలను అందిస్తారని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

**విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేర్పించాలి** జిల్లాలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చౌటకూర్ మండలం, పోసానిపల్లి గ్రామం నిర్వహించిన బడిబాట కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్ల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమని విద్యార్థుల సంఖ్య పెంపే లక్ష్యంగా సర్కారు బడుల్లో సౌకర్యాలను మెరుగుపరిచి ఊరు వాడ తిరిగి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత ,ప్రభుత్వ పాఠశాలల ప్రయోజనాలు గురించి, పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులు, విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫార్మ్, టెస్ట్ అండ్ నోట్ బుక్స్, అందించుట కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటూ సదుపాయాలు మెరుగుపరుస్తూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని,బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడానికి ముందుకు రావాలని దీని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను పెంచడం లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

## : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మండలానికి సంబంధించి 293 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు. ప్రజలకు న్యాయం చేయకుండా ప్రజల సొమ్మును దోచుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు విద్యా వైద్యం అందించాలనే కృత నిత్యంతో కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి నిరుపేద బాగుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులను అందించి సన్న బియ్యాన్ని అందజేస్తున్నామన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథం లో నడిపించేందుకు మీ కుటుంబంలో ఒక సభ్యుడిలా ఉంటూ నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. అనంతరం మండలానికి సంబంధించి 9 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓప్రవీణ్,మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొమ్మటబాబు, యూత్ అధ్యక్షుడు రామచందర్ నాయక్,మాజీ సర్పంచులు అమరసేనారెడ్డి,ఆకుల బాలయ్య,మధుసూదన్ రెడ్డి,వినోద్ నాయక్, శ్రీనివాస్ నాయక్ బాజా రమేష్, కాశ రాజేశం,గుమ్మల అజయ్, మసుద్ అలీ,బోయిని చంద్రం,అంజిరెడ్డి,లింగస్వామి, బోడపట్ల స్వామి,కనకరాజు, కాకి రాజయ్య,ప్రవీణ్ రెడ్డి, గరుగుల శ్రీనివాస్,సుధాకర్,మెట్టు వెంకట్,నాగరాజు,శ్రీశైలం, ఆయా గ్రామాల కార్యదర్శులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా మండల కార్యవర్గ సమావేశం



కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీ పట్టోల శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ పోచార రాములు గారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిజెపి మెజార్టీ స్థానాల్లో గెలిచి సత్తా చాటాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ మండల పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అమరోధి ఎల్లయ్య గారు నాయకులు ఆకుల సాయికుమార్ నరేన్ దేశ్పాండే వెంకటేశం కృష్ణ గౌడ్, రాజేందర్రెడ్డి ప్రవీణ్ గౌడ్, శివ మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ప్రశాంత్ శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ సందీప్ గౌడ్ శ్రీనివాస్ జోగిరెడ్డి ప్రశాంత్ తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే మనకు న్యాయం, మన కష్టాలు తీరతాయి
## : మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు





రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణం లోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో 366 గృహ నిర్మాణ లబ్ధిదారులకు మంజూరి పత్రాలు అందజేయడం జరిగిందని నిరుపేదలకు సొంతింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం నియోజకవర్గంలో సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందన్నారు.గత ప్రభుత్వం మెదక్ నియోజకవర్గ సంక్షేమాన్ని విస్మరించిందని ఎద్దేవా చేశారు.మన ప్రభుత్వం వచ్చిన వెంటనే 16 నెలల్లోనే నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రత్యక్షంగా కనపడుతుందన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలవుతుందన్నారు. విద్యా ,వైద్యం ప్రధాన ఎజెండాగా ముందుకు పోతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలకు వసతులు కల్పిస్తూ భవిష్యత్ తరాలు మన పిల్లలు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని రామాయంపేట మెయిన్ రోడ్ లో 25 ఎకరాలలో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించే విధంగా ముందుకు పోతున్నామన్నారు నియోజకవర్గంలో ప్రజలందరూ బాగుండాలి ప్రజల సమస్యలు తీరాలని మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు మాటలు తక్కువ చేతలు ఎక్కువగా చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు. అనంతరం గృహ నిర్మాణ లబ్ధిదారులకు 366 మంజూరి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు హౌసింగ్ పీడీమాణిక్యం,రామాయంపేట మున్సిపల్ కమిషనర్ , దేవేందర్,ఎంపీడీవో, సజీలుద్దీన్, సంబంధిత ప్రజాప్రతినిధులు గృహ నిర్మాణ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి తో మీ భూ సమస్యలన్నీ పరిష్కారం

### ✦ ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి.
### ✦ రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.గురువారం పటాన్ చెరువు మండలం, క్యాసారం గ్రామం లో నిర్వహించిన భూభారతి రెవిన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అంతకు ముందు గ్రామం లో మొక్కలను నాటారు.జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటలని అన్నారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి చట్టం అని అన్నారు. భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్టాన్ని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారుల పై ఉ






ందని అన్నారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు . క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలోరెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొల్లారంలో పర్యటించిన పీసీబీ స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం

### : లక్ష్మీ నగర్, పారిశ్రామిక వాడలో కలుషిత జలాల శాంపిల్స్ సేకరణ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమయ్యాయని ఆందోళన వ్యక్తం చేస్తూ గత రెండు నెలల క్రితం రాష్ట్ర పీసీబీ అధికారులకు ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు,ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారులు స్పందించారు.ఈ మేరకు శుక్రవారం సనత్ నగర్ పిసిబి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పిసిబి స్పెషల్ టాస్కోర్స్ బృందం సభ్యులు యశ్వంత్, ఏఈ రామప్పలు బొల్లారంలోనీ లక్ష్మీ నగర్, పారిశ్రామిక వాడలో తో పాటు పలు ప్రాంతాలలో పర్యటించారు. కలుషితమైన వాటర్ శాంపిల్స్ సేకరించారు. కలుషిత జలాల ద్వారా ప్రజా ఆరోగ్యానికి దెబ్బతీస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని అధికారులను పి.లక్ష్మారెడ్డి కోరారు. కాగా సేకరించిన శాంపిల్స్ ల్యాబ్ లో పరీక్షించిన అనంతరం రిపోర్టులు ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పి సి బి స్పెషల్ టాస్కోర్స్ బృందం, స్థానికులు పాల్గొన్నారు.

## స్వశక్తితోనే యువత ఆర్థికంగా బలోపేతం అవ్వాలి
### - ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : శుక్రవారం నాడు సదాశివపేట పట్టణంలో బిజ్జాల సాయిరాం నూతనంగా ఏర్పాటుచేసిన సంగమేశ్వర టిఫిన్ సెంటర్ ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ యువత స్వశక్తితోనే ఆర్థిక వృద్ధిలోకి రావడం జరుగుతుందని, యువత వ్యాపారంలోకి వచ్చి వారే కాకుండా మరికొంతమందికి ఆర్థికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ కౌన్సిలర్ చింత గోపాల్, పిల్లిగుండ్ల వీరేశం, చిన్న పటేల్, కో ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, నాగుల విజయ్ కుమార్, ఫణి కృష్ణ, వైశ్య సోదరులు చంద్రిక రవీందర్, చంద్రిక ప్రశాంత్, మల్లికార్జున్ వంశీ, మొట్ల కుంట రవి, దిడిగే నాగేష్, తంగడపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## లోపలికోట హనుమాన్ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం
### - పాల్గొన్న టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట లోని లోపలి కోట హనుమాన్ మందిరం నూతన ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం లో భాగంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ దేవునికి సేవ చేయడంలో మనసుకే ప్రశాంతత కలిగిస్తుందన్నారు. దైవ సేవ చేయాలంటే కూడా అదృష్టం ఉండాలన్నారు. ఆలయాభివృద్ధికై తన వంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ దేవునికి సేవ చేసే అవకాశం దొరకడం తన అదృష్టంగా భావిస్తున్నా అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసమై టీజీఐఐసీ నిర్మల జగ్గారెడ్డి సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అంతకుముందు నిర్మలా జగ్గారెడ్డి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎండోమెంట్ ఆఫీసర్ రంగారావు, శివ రుద్రప్ప ఆధ్వర్యంలో అధ్యక్షుడు మరియు కమిటీ మెంబర్స్ పోల నిర్మల మనోహర్, గాజుల అశోక్, జయరాం మనోహర్, బాలరాజు, పోల సంగమేశ్వర్ లకు ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్



రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సిద్ధన్న, మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, నాగరాజు గౌడ్, గుండు రవి, అరుణ్ కుమార్, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, లోపలికోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చిరు, కోడూరు శరత్, వీరన్న, శంకర్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, బిట్ల ప్రేమ్ కుమార్, నాగుల విజయ్ కుమార్, సత్యనారాయణ, లడ్డు, తుకారం, లోపలి కోట వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూఎస్ఏలో కేటీఆర్‌ను కలిసిన మిరుదొడ్డి అర్చన సాయి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ ; ఈ నెల జూన్ 1 న టెక్సాస్లోని ఫ్రిస్కోలోని అమెరికా సెంటర్లో భారత రాష్ట్ర సమితి పార్టీ తన రజతోత్సవ వేడుకలను జరుపుకుంది. ఈ కార్యక్రమానికి కె.టి. రామారావు ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ 25 సంవత్సరాల ప్రయాణాన్ని గుర్తుచేసు కునే అంతర్జాతీయ కార్యక్రమాల శ్రేణికి ఈ వేడుక నాంది పలికింది. హాజరైన వారిలో వెల్స్ ఫార్గోలో డేటా అనలిటిక్స్ ఇంజనీర్ మరియు నార్త్ టెక్సాస్ విశ్వవిద్యాలయం మరియు జి. నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ పూర్వ విద్యార్థిని మిర్దొడ్డి అర్చన సాయి ఉన్నారు.ఈ కార్యక్రమంలో కీర్తన మేడవాణి, అఖిల్ కల్లూరి, సిర్సిల్లా బృందం మరియు ఫణీందర్ రెడ్డి వుమ్మారెడ్డి వంటి కమ్యూనిటీకి చెందిన ముఖ్య సభ్యులు కూడా చురుకుగా పాల్గొన్నారు, ఇది పార్టీ దార్శనికత మరియు చొరవలను ప్రోత్సహించడంలో తెలంగాణ డయాస్పోరా యొక్క బలమైన మద్దతును ప్రతిబింబిస్తుంది.అమెరికా సైనిక అనుభవజ్ఞుడైన వెంకట అనిరుధ్ బండారి ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన భారతీయ-అమెరికన్ సమాజం యొక్క విభిన్నమైన మరియు నిష్ణాతులైన ప్రాతినిధ్యాన్ని ఆయన ప్రదర్శించారు.ప్రధాన వేడుకకు సమాంతరంగా నిర్వహించిన భారత సంతతికి చెందిన యువ వ్యవస్థాపకులతో జరిగిన సంభాషణా సమావేశం ఈ కార్యక్రమంలో ఒక ముఖ్యమైన అంశం. ఈ సెషన్ ఆవిష్కరణ, నాయకత్వం మరియు సామాజిక బాధ్యత చుట్టూ గొప్ప సంభాషణను పెంపొందించింది. తెలంగాణ భవిష్యత్తును రూపొందించడంలో యువత పాత్ర, సరిహద్దు దాటిన సహకారాలు మరియు రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల గురించి చర్చించి, ఈ ఉద్భవిస్తున్న వ్యాపార నాయకులతో కేటీఆర్ అర్థవంతంగా పాల్గొన్నారు. ఆర్థికాభివృద్ధికి మరియు సమాజ సాధికారతకు వ్యవస్థాపకతను శక్తివంతమైన శక్తిగా ఈ సెషన్ నొక్కి చెప్పింది.

## మిస్ యూనివర్స్ తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ ఫైనలిస్టు హైబిజ్ టీవీ కార్యాలయ సందర్శన

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మిస్ యూనివర్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2025 పోటీల ఫైనలిస్టు 30 మంది శుక్రవారం హైదరాబాద్లోని హై బిజ్ టీవీ కార్యాలయాన్ని సందర్శించారు. హై బిజ్ టీవీ ఆతిథ్యం ఇచ్చిన ఈ కార్యక్రమంలో కంటెస్టెంట్లు మాట్లాడుతూ.. తమ రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక సమస్యలపై చర్చించారు. మిస్ యూనివర్స్ ఏపీ, తెలంగాణ కార్యక్రమంలో మీడియా పార్టనర్గా ఉన్న హైబిజ్ టీవీ కార్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందని కంటెస్టెంట్లు అన్నారు. తెలుగు వారిని ప్రోత్సహించడంలో హైబిజ్ టీవీ చూపిస్తున్న ఆసక్తికి ముగ్ధులయ్యామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిస్ యూనివర్స్ కంటెస్టెంట్లతో పాటు...ఏపీ డైరెక్టర్ డాక్టర్ సునీతా, మిస్ యూనివర్స్ తెలంగాణ డైరెక్టర్ ప్రసాద్ గారపాటి,ఏపీ కో-ఆర్డినేటర్ నిరుపమా,తెలంగాణ కో-ఆర్డినేటర్ రితీష్లు పాల్గొన్నారు. ఈ సందర్భం గా, హై బిజ్ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.రాజగోపాల్, హై బిజ్ ఎల్ఎల్పి ఎమ్.డీ జె .సంధ్యారాణీ, భారతీ సిమెంట్ నుండి మల్లారెడ్డి.. ఫైనలిస్టను సన్మానించి, మిస్ యూనివర్స్ కంటెస్టెంట్లు వారి ప్రయాణంలో



విజయం సాధించాలని కోరారు. జూన్ 7న హైదరాబాద్లోని ఆజీజ్నగర్, ధారా రిసార్ట్, కన్వెన్షన్లో జరగనున్న గ్రాండ్ ఫినాలేలో ఈ ఫైనలిస్టు పోటీపడనున్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల



హయత్ నగర్, మేజర్ న్యూస్: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సరూర్నగర్ మండలం కొత్తపేటలో ఏర్పాటు చేసిన నల్ల పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కనుల పండుగగా సాగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ తోట నరసింహా యాదవ్, వైస్ ప్రెసిడెంట్ తోట కొమురయ్య యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోట మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిక్కీ లేడీస్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో విజయాన్ని వ్యక్తపరచండి, పెంపొందించండి అనే విషయం పై డా. జై మదన్ ప్రేరణాత్మక సెషన్ నిర్వహణ



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : 2025 ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో మెనిఫెస్ట్ మ్యాగ్నిఫై సక్సెస్ (విజయాన్ని ఊహించండి, వ్యక్తపరచండి, పెంపొందించండి) అనే అంశంపై ప్రముఖ సెలబ్రిటీ జ్యోతిష్కురాలు, మోటివేషనల్ స్పీకర్ డా. జై మదన్ తో ఒక ప్రత్యేక సమావేశం నగరంలోని నెక్లెస్ రోడ్ లోని హోటల్లో నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్రతిభా కుందా, హైదరాబాద్ చైర్పర్సన్, మన ఆలోచనలు, శక్తి, సంకల్పం ఇవన్నీ మన విజయాన్ని నిర్దేశించగల శక్తివంతమైన పరికరాలు. మన మనస్సు ఒక తోటలా, ఆలోచనలు విత్తనాల్లా ఉంటాయి. వాటితో పుష్పాలూ పెరిగొచ్చు, లేదా ముల్లుపొదలూ పెరిగొచ్చు, అని చెప్పారు.250 మందికిపైగా హాజరైన ఈ సమావేశంలో డా. జై మదన్ జీవితం యొక్క మూడు ముఖ్యమైన మూల్యాలు శాంతి, శక్తి, సంపద గురించి ప్రసంగించారు. ఈ మూడు ప్రతి ఒక్కరికీ భిన్నంగా ఉంటాయి. ఇది పూర్తిగా వ్యక్తిగత విషయమే, మీరు ఏం కోరుకుంటున్నారన్నదానిపై ఆధారపడి ఉంటుంది, అని చెప్పారు.ఆమె మాట్లాడుతూ, ప్రధాన అవసరాలైన కూడు, గుడ్డ, ఇల్లు , విద్య, ఆరోగ్యం ఇవి మనిషికి కావలసిన కనీస అవసరాలు. అవి తీరిన తరువాత మనం సుఖాల కోసం ఎదురు చూస్తాం. ఆ తరువాత ఆశలు, ఆత్మసాధన, శక్తి సాధన వైపు అడుగులేస్తాం. కానీ శక్తి అందరికీ రావచ్చు, దాన్ని పొందడానికి విశ్వసనీయత అవసరం, అని వివరిం చారు. అంతేకాదు, మన ప్రయాణం చివరికి వారసత్వాన్ని వదిలే దిశగా వెళ్లిపోతుంది. అప్పుడు మనం దార్శనికులు అవుతామని చెప్పారు. మరింతగా ఎదిగిన తరువాత, గౌతమ బుద్ధుడు, మహావీర్, షిర్డీ సాయిబాబా వంటి ఆధ్యాత్మిక గురువుల స్థాయికి చేరగలుగుతామని ,అది ఎంతో కొద్దీ మందికి మాత్రమే సాధ్యపడుతుంది. అందుకు గట్టి స్థాపన అవసరం, అని అన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన వేడుక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని సబర్మతి నగర్ బస్తీలో పునర్నిర్మాణం జరుపుకున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయం లో విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ★గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొన్నారు.వారితో పాటు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ఓబీసీ మోర్చ జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు బీజేపీ నేతలు హాజరైయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్య అతిథులను ఆహ్వానించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ★బిజెపి సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్,ధనరాజ్,ఆనంద్ రావు,సాయి కుమార్, జ్ఞానేశ్వర్,నీరజ్, ప్రశాంత్ మరియు ఆలయ కమిటీ చైర్మన్ గంటా నర్సింగ్ రావు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్,లక్ష్మణ్,జగన్, డి.కుమార్,జి వై గిరి,చందు,సంధ్యా★ తదితరులు పాల్గొన్నారు.

# స్పా మాటున వ్యభిచార నిర్వహణ

### ఆరుగురు అరెస్ట్.. ఒకరికి రక్షణ



అమీర్ పేట,మేజర్ న్యూస్:స్పా మాటున వ్యభిచార నిర్వహణ చేస్తున్న నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సార్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అమీర్ పేటలో ఎన్ఎస్ బ్యూటీ సెలూన్ నిర్వహిస్తున్నారు.అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.అక్కడ సహా నిర్వాహకుడితో పాటు ఐదుగురు విటులను అదుపులోకి తీసుకున్నారు.ఒక మహిళను రక్షించారు.కేసు తదుపరి విచారణ కోసం ఎస్సార్ నగర్ పోలీసులకు అప్పగించారు.

# కాపు ఆత్మీయ కలయిక




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కేపిహెచ్బి కాలనీ 9 వ ఫేస్ లో గ్రేటర్ హైదరాబాద్ కావు సంఘం అధ్యక్షులు బచ్చు రాజేశ్వర్ రావు (రాజా) బచ్చు మల్లి ఆధ్వర్యంలో కావు ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా సంఘం అభివృద్ధి తీసుకోవలసిన చర్యలు పై చర్చించారు. పలువురు పలు విధాలగా ఇచ్చిన సూచనలు దృష్టిలో ఉంచుకొని ఈ నెల 23న సమావేశానికి అందరం కలిసి సమావేశం ఐయి సూచనలు పై నిర్ణయం తీసుకుందాం అని పెద్దలు వివరించారు. సమావేశంలో భగవాన్, నారాయణ రావు, నరేన్, కొత్తపల్లి సుబ్బారావు, సత్యనారాయణ రావు, కొల్లా శంకర్, ప్రసాద్, యువ నాయకులు బచ్చు మల్లి, వల వల నాయుడు, సుభాష్, సుబ్బారావు, తుమ్మల మోహన్, బాలాజీ, పాపారావు, నాయుడు మురళి, లడ్డు సాయి, ఇస్సు, నారాయణ, సుబ్బు, సుబ్రమణ్యం, గిరి నాయుడు, నిమ్మకాయల నాయుడు మహిళా మణులు గాలి అనిత, ఏళ్ల శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా నవ వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

## - నవ వధువుకు పుస్తె మట్టెలు అందజేసిన గోలి సంతోష్

గజ్వేల్, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ సౌజన్యంతో ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా నవ వధువు వివాహానికి పూస్తే మట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ..మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ కి చెందిన మడుగురి వెంకటేశం ఇటీవల మృతి చెందడంతో వారి కూతురు వివాహానికి మాజీ ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా పూస్తే మట్టెలు అందజేయడం జరిగిందని త్వరలో ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం ఉన్నదని వారి జన్మదినం పురస్కరించుకొని ముందస్తు సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, నాయకులు మర్కంటి కనకయ్య, గుంటుకు రాజు, ఆర్ కే శ్రీనివాస్, పల్లెపహాడ్ మాజీ



జెడ్ పి టి సి రాములు, మాజీ సర్పంచ్ మల్లేశం, కనకయ్య, నంద్య, ఆర్.ఎం.పి నర్సింలు, అశోక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

## : తహసిల్దార్ అశోక్



కొండాపూర్ మేజర్ న్యూస్ : కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న కొండాపూర్ మరియు మల్కాపూర్ గ్రామాలలో ఉన్న మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలకు వచ్చిన దరఖాస్తుదారులతో మాట్లాడుతూ ఏ సమస్యపై మీరు వచ్చారు దరఖాస్తుకు సంబంధించి మీ సేవ యజమానులు మీ వద్ద ఎంత రుసుము తీసుకుంటున్నారు అని తెలు సుకు న్నారు. మీసేవ యజమానులు తో మాట్లాడుతూ దరఖాస్తుదారులకు చెందిన భూ సమస్యలైన విద్యార్థులకు సంబంధించిన ధ్రువపత్రములు అయినా వెను వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేసి తాసిల్దార్ కార్యాలయం లకు సకాలంలో తీ సు కొచ్చి ఇవ్వాలని మీసేవ యజమానులను తాసిల్దారు గారు ఆదేశించి ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రచార వాల్ పోస్టరు ఆవిష్కరణ

## : తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ డివిజన్ కేంద్రంలోని శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో రామాయంపేట మండలం రామాయంపేట గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క ప్రచార వాల్ పోస్టరును తూప్రాన్ ఆర్.డి ఓ జయ చంద్రా రెడ్డి ఆధ్వర్య లో ఆవిష్కరించారు,ఇందులో భాగంగా ఆర్. డి.ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ, కాలేజీ యొక్క ప్రత్యేకతల గురించి వివరిస్తూ అనుభవం, అంకితభావం కల్గిన బోధనా సిబ్బంది , విద్యార్థులకు కంప్యూటర్ అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికై వ్యక్తిత్వ వికాస నిపుణులచే ప్రత్యేక తరగతులు , పోటీ పరీక్షలకు గైడెన్స్, ఉచిత శిక్షణ మరియు అన్ని రకాల కోర్సులతో పాటు మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సు మరియు స్వయం కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అందరూ విద్యార్థులు రామాయంపేట పరిసర ప్రాంతం లో గల మరియు చెగుంట, నార్సింగి, తూప్రాన్ పట్టణ ప్రాంతం లో గల ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ



కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ తో పాటు , అధ్యాపకులైన భరత్ కుమార్ ,వెంకటేశం రాజు, సుజాత , భవాని నవీన్, (తెలుగు) మరియు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# భారతి నగర్ డివిజన్లో అధికారులతో పర్యటించిన కార్పొరేటర్స్ సింధు ఆదర్శ రెడ్డి





రామచంద్రపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ 111 డివిజన్ లో జోనల్ కమిషనర్ హేమంత్ గారు, కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారు, డెప్యూటీ కమిషనర్ సురేష్ గారు,ఇంజనీరింగ్ ఎస్.ఈ శంకర్ %వ% పారిశుద్ధ్యం విభాగం అధికారులతో కలిసి కాలనీలలో విస్తృతంగా పర్యటించి డివిజన్ లో పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎల్.ఐ.జీ మెయిన్ రోడ్ నుండి మ్యాక్ సొసైటీ కాలనీ అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కనెక్షన్ మరియు ఇతర పనుల వలన గుంతలు ఏర్పడడం తో నూతన సి సి రోడ్ మంజూరు చేయాలని ,మ్యాక్ సొసైటీ కాలనీ కమ్యూనిటీ హాల్ మిగిత పనులకు అధిక నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ గారు కోరడం జరిగింది.

అలాగే మాక్స్ సోసైటీ కాలనీకి వెళ్లే దారిలో భేల్ స్థలం లో రోడ్డుకిరువైపులా చెత్తచెదారం పేరుకుపోయి,దుర్గంధభరితమైన వాసన వెదజల్లుతుండటంతో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా గతం లో శుభ్రం చేయించిన పలితం లేదు అని కార్పొరేటర్ గారు తెలిపారు.కనుక బెల్ యాజమాన్యం తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని,చైన్ లింక్ మెష్ ఏర్పాటు కు నిధులు మంజూరు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొరేటర్ గారు కోరడం జరిగింది.

ఇక్రిశాట్ ఫెన్సింగ్ ఏరియా రోడ్ లో ఇళ్ల పైన వ్రేలాడుతున్న ఎలక్ట్రికల్ వైర్లు ఉన్న స్తంభాలను తొలిగించి నూతన స్తంభాలను వేయాలని కోరగా,వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.బి.డి.ఎల్ మరియు ఏం.ఐ.జీ కాలనీ లో ఓపెన్ జిమ్ పరికరాలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన రిపేర్ చేయడం లేదని,పటాన్చెరు సర్కిల్ కు బ్రాంచ్ ప్రూనింగ్ వెహికల్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.వారు స్పందిస్తూ పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులను మంజూరు చేయ డానికి కృషి చేస్తానని జోనల్ కమిషనర్ హేమంత్ గారు పేర్కొ న్నారు.వారి తో డి.ఈ దేవేందర్, ఏ.ఈ ఫైజల్,మెడికల్ ఆఫీసర్ విజయ రామ్ రావు,కాలనీ అధ్యక్షులు,సర్కిల్ డివిజన్ బి.అర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ ఆంజనేయ స్వామి విగ్రహానికి భూమి పూజ చేసిన పటాన్చెరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం మేజర్ న్యూస్ :శేరి లింగంపల్లి నియోజకవర్గం ఎంఐజీ కాలనీ లో గల శ్రీ రామాలయం ప్రాంగణం లో శ్రీ అభయా ఆంజనేయ స్వామి వారి 27 అడుగుల విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.అనంతరం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీ శివ మరియు నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.తన వంతు సహాయం గా ఒక లక్ష





పదకొండు రూపాయలు విగ్రహ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులకు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు వెంకట్ రావు, భాస్కర్ ముదిరాజ్,కుమార్, కమిటీ సభ్యులు భీమ్ రెడ్డి,సత్యనారాయణ, యు శ్రీనివాస్,ఎస్ శ్రీనివాస్,ధనుంజయ బాబు,రామ ప్రసాద్,నారాయణ,జనార్ధన్,దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో శుక్రవారం నాలుగవ రోజు భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు,భూ సమస్యలుఉ న్న రైతులు తమ ఆర్జీలను రెవెన్యూ సిబ్బందికి అందజేశారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గ్రామాల్లో భూభారత రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సుకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని.ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈ నెల12 తారీకు వరకు మండలంలోని ఆయా గ్రామాలలో కొనసాగుతుందన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ప్రీతీ,ఇమద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్



రమేష్,ఆపరేటర్ రాజు,కళ్యాణ్,తాడెం తిరుపతి, నర్సింలు,నవీన్,కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, భాజ రమేష్,ఆకుల మల్లేశం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మాల్‌ఖాన్‌పేట్‌లో కృత్రిమ ఇసుక కలకలం

### ◆ అనుమతుల్లేకుండానే తయార్నీ రెవెన్య డిపార్ట్‌మెంట్ నిర్లక్ష్యం
### ◆ ఎమ్మార్వోకి తెలియదట్న అధికారుల మౌనంపై గ్రామస్థుల ఆగ్రహం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ఇస్మాల్‌ఖాన్‌పేట్ గ్రామంలో అనుమతులు లేకుండానే కృత్రిమ ఇసుక తయారీ జరుగుతోందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారులు చూస్తూ చూశారా లేక తెలియనట్టు నటిస్తున్నారా అన్నదానిపై ప్రజల్లో శంకలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ శివారులో ఉన్న స్థలంలో పెద్ద ఎత్తున మిషన్లతో ఇసుక తయారీ జరుగుతుండగా, అధికారుల మౌనమే ప్రశ్నలు కలిగిస్తోంది.

"ఇదంతా వాళ్ల కళ్లముందే జరుగుతోంది. ఎవరి అనుమతి లేకుండా ఇలా సాధ్యమా?" అంటూ గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. మేము ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.







ఎమ్మార్వో మాటలు ఆశ్చర్యంగా ఉన్నాయి. పరిశీలన కోసం విలేకరులు సంప్రదించిన ఎమ్మార్వో, "ఇస్మాల్‌ఖాన్‌పేట్‌లో ఇలాంటి కృత్రిమ ఇసుక తయారీ గురించి మాకు ఎలాంటి సమాచారం లేదు" అని వివరణ ఇచ్చారు.

ఇదే మాట ప్రజలను మరింత అసహనానికి గురిచేసింది. "గ్రామస్తులు చూస్తున్నారు, మీడియా చూస్తోంది, మేము మాత్రం చూడలేదా?" అంటూ స్థానిక యువకులు మండిపడుతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలూ ప్రయోజనంలేకుండా పోయాయా?**

కృత్రిమ ఇసుకపై జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆంక్షలు విధించి, గ్రామాల్లో ఇలాంటి పనులను నిలిపివేయాలని స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. అయితే, హిందీ స్థాయి అధికారులు వాటిని పాటించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**శాస్త్రవేత్తల హెచ్చరికలు**

కృత్రిమ ఇసుకను నిర్మాణాలలో ఉపయోగిస్తే భవనాలు కూలిపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు కూడా హెచ్చరిస్తున్నారు. దీనితో ప్రజల్లో భయాందోళన నెలకొంది. "ఇవాళ కట్టిన ఇల్లు రేపు పడిపోతే ఎవరూ బాధ్యత తీసుకోరు," అని ఒక స్థానిక రైతు ఆవేదనతో చెప్పారు.

**రాజకీయ అండ ఉన్నవారికి భయం లేకుండా పోయిందా?**

ఈ కృత్రిమ ఇసుక తయారీ వెనక రాజకీయ అండ ఉందన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పట్టించుకోకపోవడం వెనుక అంతర్గత ఒత్తిళ్లే కారణమంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

☞ **వ్యాఖ్య:** ఇలాంటి కార్యకలాపాలు అధికారులు చూసీ చూడనట్టుగా వదిలేస్తే, ప్రభుత్వ నిబంధనలే అర్థం లేకుండా పోతాయి. కలెక్టర్ కార్యాలయం ఈ వ్యవహారంపై తక్షణమే దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సంగారెడ్డిలో ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు

### - సర్వే నెం. 374 లో అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ వ్యక్తులు
### - అధికారుల నిర్లక్ష్యం పై సిసిఎల్ఎకు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త



సంగారెడ్డి టౌన్ మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని సర్వే నంబర్ 374లో ఉన్న ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇది సాధ్యమవుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై సమగ్ర విచారణ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ తెలంగాణ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.

**తప్పుడు సమాచారం ఆధారంగా ఇండ్ల నంబర్లు:**

భారీ ఆస్తి విలువ కలిగిన సర్వే నెం. 374లోని ప్రభుత్వ ఖాళీ భూమిని ఐదుగురు ప్రైవేట్ వ్యక్తులు దాదాపు 900 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇండ్లు లేని చోట ఇండ్ల నెంబర్‌లు ఉన్నట్టు మున్సిపల్ కార్యాలయానికి తప్పుడు సమాచారం ఇచ్చి, జి.ఓ 59 కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేశారు. సంబంధిత నిబంధనలకు విరుద్ధంగా, ఈ దరఖాస్తులకు ఆధారంగా మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్‌లు మంజూరు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**విచారణ లేకుండా నిర్మాణాలు సాగుతున్నవే:**

సంఘటనపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, తహసీల్దార్ సంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లకు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని శ్రీధర్ తెలిపారు. "ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే. వారు పట్టించుకోకపోవడం అనేది అనేక అనుమానాలకు తావిస్తుంది," అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**రాజకీయ ప్రొటెక్షన్‌తో అధికారులపై ఒత్తిడి:**

ప్రైవేట్ వ్యక్తులు రాజకీయ అండను పొందడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి నిర్మాణాలకు అనుమతులు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ



భూముల్లో అక్రమ కట్టడాలు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయని, భూ భారతి చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని శ్రీధర్ ఫిర్యాదులో కోరారు.

**సిసిఎల్ఏ కార్యాలయానికి ఫిర్యాదు:**

ఈ అంశంపై హైదరాబాద్‌లోని తెలంగాణ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీల్ ఏ) కార్యాలయానికి ఫిర్యాదు చేయడం ద్వారా, రాష్ట్ర స్థాయిలో స్పందన ఆశిస్తూ సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ అధికారికంగా విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోండి

### - తహసిల్దార్ దత్త రెడ్డి



రేగోడు మేజర్ న్యూస్: కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినిగం చేసుకోవాలని తహసిల్దార్ దత్త రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రేగోడులో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించి రైతుల నుండి వచ్చిన భూ సమస్యల అర్జీలను తీసుకున్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ.. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావార్ లు ఫెరోజ్, విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది రాములు, లక్ష్మణ్, పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు శ్యామ్ రావు కులకర్ణి, రాధా కిషన్, సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ, మాజీ సర్పంచ్ మాన్నే విజయభాస్కర్,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు పిర్యా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి మృతి చెందిన ఘటన సదాశివపేట మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరలోకి వెళితే రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన శుక్రవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ శివారులో చోటు చేసుకుందని, సీఐ మహేష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సదాశివపేట నుండి సైదాపూర్ గ్రామానికి త్రివిలర్ ఆటో లో వెళ్తున్న క్రమంలో కంబాలపల్లి శివారు హనుమాన్ మందిరం వద్ద ఎదురుగా వస్తున్న లారీ డీ కొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సాయికిరణ్ (22), అభిషేక్ (13) ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందారన్నారు. మృతులు కొండాపూర్ మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. ఈ మే- రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## రాయికోడ్ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆశాజ్యోతి



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండల కేంద్రానికి నూతన తహసీల్దార్ గా ఆశాజ్యోతి శుక్రవారం నాడు బాధ్యతలను స్వీకరించారు.మండల కేంద్రంలో తహసీల్దార్ గా శ్రీనివాస్ విధులను నిర్వర్తించి బదిలీపై వెళ్లిన శ్రీనివాస్ స్థానంలో సంగారెడ్డి లో విధులను నిర్వర్తించిన ఆశాజ్యోతి రాయికోడ్ మండలానికి రావడం జరిగింది.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు.అనంతరం ప్రభుత్వం చేపట్టిన నూతన రెవిన్యూ చట్టం భూ,భారతి ద్వారా భూ సమస్యలను అధికారుల దృష్టి తెచ్చి సమస్యలను పరిష్కారం చుకోవాలని కోరారు.

## రైతులకు అందుబాటులో జనము విత్తనాలు

రేగోడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రేగోడు లోని సొసైటీ కార్యాలయం వద్ద రైతుల కోసం జనము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రేగోడు మండల వ్యవసాయ అధికారి జావిద్ శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ జనుము విత్తనాలు 40 కిలోల బస్తా రూ: 2510 రూపాయలని అవసరమున్న రైతులు నేటి నుండి తీసుకోవలని తెలిపారు. కావాల్సిన పత్రాలు 1.పట్టా పాస్ బుక్,2.ఆధార్ కార్డ్ జిరాక్స్, 3.బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు తేవాలని మండల వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.